ప్రజాశక్తి
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024 5
శ్రీ సత్యసాయి

బోల్తా పడిన ఉదయ్‌కిరణ్ ప్రయివేటు పాఠశాల బస్సు

ప్రయివేటు పాఠశాల బస్సు బోల్తా

ఆరుగురు విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మండలం పెడపల్లి సమీపంలో విద్యార్థులతో వెళ్తున్న పాఠశాల బస్సు గురువారం సాయంత్రం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... పెడపల్లికి చెందిన ఉదయ్‌కిరణ్ అనే ప్రయివేటు పాఠశాలకు చెందిన టాటా మ్యాజిక్ వాహనం గురువారం సాయంత్రం పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులను సొంత గ్రామం బత్తలపల్లికి తీసుకెళ్తోంది. ఈ క్రమంలో వేగంగా వెళ్తూ పెడబల్లి క్రాస్ వద్ద అదుపు తప్పి వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి బస్సుల్లో ఉన్న విద్యార్థులను బయటకు తీసి రక్షించారు. స్వల్ప గాయాలతో విద్యార్థులు బయటపడడంతో ప్రమాదం తప్పింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పుట్టపర్తి సత్యసాయి ఆసుపత్రికి తరలించారు. పరిమితికి మించి వాహనంలో విద్యార్థులను ఎక్కించుకుని వేగంగా వెళ్లడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద విషయం తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. పెద్ద సంఖ్యలో ప్రమాద స్థలం వద్దకు చేరుకున్నారు. పిల్లలందరూ క్షేమంగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నారు.

రాయదుర్గం పట్టణ సమీపంలోని బిటిపి రోడ్డులో ఏర్పాటు చేసిన అనధికార లేఅవుట్

- రాయదుర్గంలో యథేచ్ఛగా అనధికారిక లేఅవుట్లు
- ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు
- 'అధికారం' అండతో రెచ్చిపోతున్న రియల్టర్లు
- జోరుగా క్రయవిక్రయాలు
- పట్టించుకోని అధికారులు

నిబంధనలకు పాతర..అక్రమాల జాతర..!

రాయదుర్గం పట్టణ పరిసరాల్లో అక్రమ లేఅవుట్ల జాతర కొనసాగుతోంది. రియల్టర్లు నిబంధనలను తుంగలో తొక్కేసి యథేచ్ఛగా క్రయవిక్రయాలు చేసేస్తున్నారు. పట్టణ పరిసరాల్లో అన్నివైపులా అక్రమ లేఅవుట్లు వెలిశాయి. గతంలో ఉన్న వాటికి తోడు కొత్తవీ ఏర్పాటు అవుతున్నాయి. అక్రమ లేఅవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లేఅవుట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం, అధికారుల నుంచి అనుమతులు లేకున్నా రియల్టర్లు వాటిని వేసేస్తున్నారు. అధికారం అండదండలతో కొందరు అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకుని అక్రమ లేఅవుట్ల వ్యవహారాన్ని కానిచ్చేస్తున్నారు.

ప్రజాశక్తి-రాయదుర్గం

జాతీయ రహదారి- 544డి రాయదుర్గం మీదుగా వెళ్తోంది. ఇది ఏర్పడిన తరువాత రోడ్డుకు అనుకున్న ఉన్న స్థలాలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడింది. ఇదే అదునుగా రియల్టర్లు అనధికారి వెంచర్లను యథేచ్ఛగా వేసేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఒకప్పుడు వ్యవసాయ పొలాలుగా ఉన్న భూములు ఇప్పుడు వెంచర్లతో దర్శనమిస్తున్నాయి. రాయదుర్గం పట్టణంలోని కోతిగుట్ట, జాతీయ రహదారికి ఇరువైపులా 74-ఉడేగోళం గ్రామం, పైతోట, బిటిపి రోడ్డుకు ఇరువైపులా, కనేకల్ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్లు, జగనన్న కాలనీలు, కొండగుట్టల వద్ద అనేక అనధికారిక లేఅవుట్లు వెలిశాయి. రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో కొత్తగా ఎటువంటి లేఅవుట్లూ మంజూరు కాలేదు. దశాబ్దాల క్రితమే లేఅవుట్‌ల మంజూరు ప్రక్రియ నిలిచిపోయింది. లేఅవుట్ ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల మేరకు 80 అడుగుల ప్రధాన రహదారి, 40 అడుగుల అంతర్గత రోడ్లు, 15 శాతం ఖాళీ స్థలాన్ని ఉంచాలి. వీటితోపాటు కాలనీ యజమానులు కాలనీ అభివద్ధి కోసం రోడ్లు మురికి కాలువలు విద్యుత్ స్తంభాలు, పైప్‌లైన్ల ఏర్పాటు మొదలైన వాటికోసం నిర్ణీత సొమ్మును డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ప్లాట్లు కూడా నిర్దేశించిన కొలతలతోనే ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇవిన్నీ ఖర్చుతో కూడుకున్నవి కావడంతో ప్లాట్ల యజమానులు ముందుగా పొలం యజమానితో ధర మాట్లాడుకుని కొంత అడ్వాన్స్ చెల్లించి లేఅవుట్ ఏర్పాటును ప్రారంభిస్తారు. వారికి నచ్చిన వెడల్పుతో నామమాత్రంగా రోడ్డును వదిలి, వారికి అనువైన కొలతలతో ప్లాట్లు వేసి రాళ్లను పాతుతారు. కంప్యూటరైజ్డ్ లేఅవుట్ మ్యాప్‌ను తయారుచేస్తారు. దాన్ని చూపించి లేఅవుట్ జాతీయ, ప్రధాన రహదారులకు చాలా దగ్గరగా ఉందని, వేగంగా అభివద్ధి చెందుతుందని, చౌక ధరలకే ప్లాట్లను విక్రయిస్తున్నట్లు ప్రచారం చేస్తూ విక్రయాలు ప్రారంభిస్తున్నారు. ఇక రియల్ ఎస్టేట్ దళారులు రంగంలో దిగి స్థలాలు కొనే వారిని ప్రలోభపెట్టి అధిక ధరలకు ప్లాట్లను కొనుగోలు చేయిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ కొందరు దళారులను ఏర్పాటు చేసుకుని వారి చేత రిజిస్ట్రేషన్లను త్వరితగతిని చేయించేస్తున్నారు. అక్రమ లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు అనుమతులు ఇవ్వకుంటే దళారులు ప్రజాప్రతినిధుల సాయంతో దొడ్డిదారిని అనుమతులు తెచ్చేస్తున్నారు. ఇలా నిర్మాణాలు చేస్తున్న వాటిని అధికారులు కనీస పరిశీలించకుండా కొళాయి, విద్యుత్ తదితర కనెక్షన్లకు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఈ అనుమతుల నిమిత్తం గహ నిర్మాణదారుడు ఆయా శాఖలకు అదనంగా పెద్ద మొత్తంలోనే డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది.

రాయదుర్గం పట్టణ సమీపంలోని కోతిగుట్ట వద్ద ఏర్పాటు చేసిన అనాధికార లేఅవుట్

ప్రభుత్వ ఆదాయానికి గండి

అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వా దాయానికి పెద్ద మొత్తంలోనే గండిపడుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన రిజిస్ట్రేషన్ సొమ్ము, అభివద్ధి ఫీజు, రిజర్వు స్థలం తదితరం రావడం లేదు. లేఅవుట్లలో గృహాలకు అవసరమైన రోడ్లు, మురికికాలువలు, వీధిదీపాలు, కొళాయి కనెక్షన్లు, ఇతర ప్రజా అవసరాలను ఏర్పాటు చేసేందుకు ఇబ్బందులూ తలెత్తుతున్నాయి. రాయదుర్గం పురపాలక సంఘంలో ఇదివరకు పనిచేసిన కమిషనర్ బదిలీ కాగా కొత్తగా చేరిన కమిషనర్ అనారోగ్య కారణాలతో సెలవులో ఉన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం సూపర్‌వైజర్ పోస్ట్ దీర్ఘకాలంగా ఖాళీగా ఉంది. కళ్యాణదుర్గం పురపాలక సంఘం టిపిఎస్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం కిందిస్థాయి అధికారులు కూడా లేకపోవడంతో అనధికారిక లేఅవుట్లపై పట్టించుకునేవారు కరువయ్యారు. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగం రాయదుర్గంలో జరుగుతున్న అక్రమ లేఅవుట్ల వ్యవహారంపై దృష్టి సారించి, వాటికి అడ్డుకట్ట వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలున్నాయి..

భూములు, ప్లాట్ల క్రయవిక్రయాలకు నిర్ణీత రుసుం చెల్లిస్తే రిజిస్ట్రేషన్లు చేసేలా తమ శాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయి. ఈ మేరకు తాము రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం. నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కొనసాగిస్తున్నాం.

శ్రీనివాసులు, సబ్‌రిస్టార్.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిద్దాం

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నూతనంగా ఏర్పడిన సత్యసాయి జిల్లాలో తొలిసారిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను నిష్పక్షపాతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఓటర్ల జాబితా, ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి క్లైములు ఏవైనా తొలగించాలంటే జిల్లా ఎన్నికల అధికారి దష్టికి తీసుకువెళ్లిన తరువాతనే తొలగించాలన్నారు. తుది జాబితా తరువాత 30 వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని త్వరగా పరిశీలించి పరిష్కరించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారులను ఆదేశించామన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామన్నారు. జిల్లాలో స్వేచ్ఛాయతంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఏమైనా తప్పులు, పొరబాట్లు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దష్టికి తేవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఒకే చోట ఒకే వ్యక్తి రెండు మూడు చోట్ల పేర్లు ఉన్నాయని, కొన్నిచోట్ల ఉన్న ఓట్లను తొలగిస్తున్నారని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. తప్పనిసరిగా అలాంటి తప్పులు సరిదిద్దుతామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. జిల్లాలో రెండు చోట్ల కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల కౌంటింగ్‌ను గోరంట్లలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల కౌంటింగ్‌ను లేపాక్షి మండలం చోళసముద్రం సమీపంలో ఉన్న గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఈవీఎంలు భద్రపరుచుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కొండయ్య, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైముద్దీన్, సిపిఎం పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, టిడిపి ప్రతినిధి మనోహర్ మాల, వైసీపీ ప్రతినిధి రాజారెడ్డి, కాంగ్రెస్ నుంచి గంగాద్రి, జనసేన అబ్దుల్ ఖాదర్, బీఎస్పీ సుబ్బరాయుడు, ఆమ్ ఆద్మీ పార్టీ నాగరాజు, బిజెపి నుంచి రామాంజనేయులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాల సీజ్

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని శ్రీకంఠపురంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న భాష్యం పాఠశాలను డిఇఒ మీనాక్షి గురువారం సీజ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐతో పాటు విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన డిఇఒ పాఠశాలను సీజ్ చేశారు.

టిడిపితోనే బీసీల అభివృద్ధి

గాండ్లపెంట : టిడిపితోనే బిసిల అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్, మహిళ కమిషన్ మాజీ సభ్యురాలు పర్వీన్‌భాను అన్నారు. మండల కేంద్ర సమీపంలో ఉన్న ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో గురువారం జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, మాజీ ఎంపీపీ గంగరాజు, సర్పంచులు శివప్ప నాయుడు, అనసూయమ్మ, మైనార్టీ నాయకులు అక్రమ్‌బాషా, మాజీ సర్పంచ్ ప్రసాద్, బీసీ నాయకుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని షిర్డీ సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాయి నగర్లో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 70 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ జలదంకి సూర్యనారాయణ, హేమంత కుమార్, టిసి. నారాయణ రెడ్డి, రెడ్ క్రాస్ స్టేట్ కోఆర్డినేటర్ మోహన్‌కృష్ణ, సిబ్బంది హరికృష్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బత్తలపల్లి : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ శివశంకర్‌నాయక్ గురువారం పరిశీలించారు. మండలంలోని సంజీవపురం, యర్రాయపల్లి, ఈదుల ముష్టూరు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమమా.. వైసీపీ సమావేశమా..?

వైఎస్ఆర్ ఆసరా మెగా చెక్కు అందజేస్తున్న ఇన్‌ఛార్జి, తదితరులు

- ప్రభుత్వ కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జి
- వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరించిన అధికారులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రభుత్వ పథకాల అమలు స్థానిక ప్రజా ప్రతినిధి చేతుల మీదుగా జరగాల్సి ఉంది. అయితే అందుకు భిన్నంగా కదిరి మున్సిపల్ అధికారులు వ్యవహరించిన తీరు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. 'నవ్విపోదురు గాక మాకేంటి' అన్న చందంగా వైసీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు చేసిన నిర్వాకం స్థానిక ప్రజా ప్రతినిధిని కించపరిచే విధంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందుకు సంబంధించిన వివరాలు... గురువారం స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళల సంఘాల సభ్యులకు ఆసరా పథకాన్ని అందజేసే కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా చేపట్టాల్సుంది. అయితే అందుకు భిన్నంగా అధికారులు, వైసిపి నాయకులు వ్యవహరించారు. ప్రజా ప్రతినిధిని కాదని చట్ట సభలలో ఎటువంటి ప్రాతినిధ్యం లేని, ఇటీవల వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన మాక్బుల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వాస్తవానికి ప్రభుత్వ పథకాలు అమలులో లబ్ధిదారులకు చేరవేయడంలో ప్రోటోకాల్ మేరకు స్థానిక ప్రజాప్రతినిధి ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ చేయాల్సి ఉంటుంది. అయితే అందుకు విరుద్ధంగా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధి చేతుల మీదుగా కాకుండా ఇన్‌ఛార్జి చేతుల మీదుగా పంపిణీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంలో అధికారులు వ్యవహరించిన తీరుకు స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంలో మక్బుల్ అహ్మద్ పాల్గొనడంపై మున్సిపల్ కమిషనర్‌ను ప్రజాశక్తి వివరణ కోరగా స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాలకు వెళ్లారని అన్నారు. ఇతర వాటిపై ఆయన స్పందించలేదు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రజాసమస్యలపై సిపిఎం రాజీ లేని పోరాటాలు చేస్తోందని ఆపార్టీ నాయకులు బడా సుబ్బిరెడ్డి, జిఎల్. నరసింహులు పేర్కొన్నారు .ప్రజా ఉద్యమాల కోసం సిపిఎం చేపట్టిన ప్రజానిధి సేకరణ గురువారం కదిరి పట్టణంలో కొనసాగింది. ఈ సందర్భంగా వీరు ఇంటింటికి తిరుగుతూ ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యల మీద సిపిఎం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో అన్ని వర్గాల ప్రజల పైన విపరీతమైన భారాలు మోపుతున్నాయని వీటికి వ్యతిరేకంగా ప్రజల తరపున సిపిఎం పోరాడుతుందని తెలిపారు. ప్రజా ఉద్యమాల కోసం ప్రజలు తమ వంతు విరాళాలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బడా సుబ్బిరెడ్డి, జిఎల్ నరసింహులు, ఈఎస్ వెంకటేష్, జడ్పీ శ్రీనివాసులు, దిల్షాద్, లక్ష్మీనారాయణ, జంగాలపల్లి పెద్దన్న, సాంబ, రమేష్, బ్యాల్ల అంజి, కదిరప్ప, జగన్మోహన్, బాబా, నాగార్జున, ముస్తాక్, రామ్మోహన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న నాయకులు

హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

గతనెలలో జరిగిన 16 రోజుల సమ్మెకాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పారిశుధ్య కార్మికసంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాబు, మకుంద డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ రాంకుమార్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుధ్యకార్మికులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెకాలంలో వేతనాలు జీవో నెంబరు 1 ప్రకారం విడుదల చేయాలన్నారు. జీవో నెంబర్ 12 ప్రకారం సంక్రాంతి పండుగ కానుక రూ.వెయ్యి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి అయూబాఖాన్, మున్సిపల్ కార్మికసంఘం నాయకులు చెన్నకేశవులు, ఓబుళప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు

జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో గత నెల 28వ తేదీన నిర్వహించిన హాకీ పోటీలలో జీవనజ్యోతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెచ్ఎం సిస్టర్ ఝాన్సియ తెలిపారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తమ పాఠశాల విద్యార్థులు ఇప్పటికే పలు క్రీడలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారన్నారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీల సబ్ జూనియర్ జట్టుకు ఆర్. అభిలాష్, ఎస్. ఫజులుద్దీన్, ఎస్. శబిరిష్ గౌడ్ ఎంపికయ్యారన్నారు. వీరు ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు కర్నూలులో జరిగే 14వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

చెప్పడం కాదు.. చదివించాలి... : డిఇఒ

ప్రజాశక్తి-హిందూపురం

ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలు చెప్పడం కాదు... వారితో చదివించి మెరుగైన ఫలితాలను తీసుకురావాలని ఇందులో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి ఉపాధ్యాయులను హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఎంజీఎం పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయ హాజరు పట్టికలో ఓ డి లు ఎక్కువగా ఉండడంతో హెచ్ఎం సామ్రాజ్యంను ప్రశ్నించారు. పదవ తరగతికి సంబంధించి మెరుగైన ఫలితాలు సాధించడానికి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. గతంలో వచ్చిన పదవ తరగతి ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక సబ్జెక్టుకు ముగ్గురు నుంచి నలుగురు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఫలితాలు ఎందుకు రావడం లేదన్నారు. తాము పాఠ్యాంశాలు బోధిస్తున్నామని, విద్యార్థులు చదవడం లేదని కొంతమంది ఉపాధ్యాయులు చెప్పడంతో వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠ్యాంశాలు బోధించే సమయంలో విద్యార్థులకు అర్థమయ్యే విధానంలో చెబితే ఎందుకు అర్థం చేసుకోరని, అలా చేతకాకపోతే ఎందుకు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని ప్రశ్నించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు చెప్పడం కాదని చదివించాలని, అప్పటికి విద్యార్థులు వెనకబడి ఉంటే వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారిని దత్తత తీసుకొని వారికి అర్థమయ్యే విధానంలో వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తాము పురపాలక సంఘ పాఠశాలల్లో పని చేస్తున్నామని, తామందరం ఇక్కడే పాతుకు పోయామని, మమ్మల్ని ఎవరు ఏమి చేసుకోలేరని అనే ఆలోచనల నుంచి బయటకు రావాలన్నారు. మార్పు రాకపోతే, కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురంలో అధికార పార్టీకి భారీ షాక్ తగలింది. అధికార పార్టీకి చెందిన 20వ వార్డు కౌన్సిలర్ పరుశురాం ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. బాలకృష్ణ పరశురామ్‌కు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి నాయకులు హిదయాతుల్లా ఆధ్వర్యంలో కోట ప్రాంతంతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన యువకులు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కౌన్సిలర్ పరుశు రాం మాట్లాడుతు ఇప్పటి వరకు తాను ప్రాతినిథ్యం వహవిస్తున్న వార్డులో ఒక్క అభివృద్ధి పనికూడా చేపట్టలేదన్నారు. పేరుకే పదవులని అభివృద్ధి మాత్రం ఏ మాత్రం లేదని ఎన్ని రోజులు ఉన్నా వైసీపీలో అభివృద్ధి జరగడం సాధ్యం కాదని గమనించానని అన్నారు. అందుకే టిడిపిలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వార్డు నాయకులతో సమీక్ష : హిందూపురం పట్టణంలోని పలు వార్డుల నాయకులతో గురువారం పట్టణంలోని జెవిఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే బాలకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండల నాయకులతో సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడి ఘటనపై జేసీ విచారణ

కొత్తచెరువు : ఆర్ఐ దుర్గేష్‌పై వైసిపి నాయకుడి దాడి ఘటనపై జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ విచారణ చేపట్టారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్డీవో భాగ్యరేఖతో కలసి గ్రామన్ని సందర్శించి సచివాలయ సిబ్బందితోనూ గ్రామ ప్రజలతోనూ విచారణ నిర్వహించారు. తక్షణమే కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేయాలని సిఐ రాజా రమేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కళావతి, విఆర్ఓ రమేష్ రెడ్డి, చెన్నయ్య, సచివాలయ సిబ్బంది. పాల్గొన్నారు.

నేడు టిడిపి సమావేశం

ఓబుళదేవరచెరువు : స్థానిక వెంకటసాయి ఐటిఐలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ కన్వీనర్ జయచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి టిడిపి సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో,కదిరి
O.S. No. 179/2015
Between:
కె.వెంగమ నాయుడు ...Plaintiff
మరియు
నడిమిగోర్ల ఆంజినేయులు Died Rep by L.Rs.,No.2 to 4 మరియు ఇతరులు ...Defendants
D3:నడిమిగోర్ల నాగరాజు S/o Late ఆంజినేయులు,
D4:ఎన్.స్వర్ణలత W/o సుధాకర్, D/o Late ఆంజినేయులు, Both are Residing at D.No:3/157, కుమ్మరవాండ్లపల్లి, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
పై దావాలోని 3వ మరియు 4వ ప్రతివాదులకు దావా సమన్లు
పై దావాలోని వాది కె.వెంగమ నాయుడు, 3వ మరియు 4వ ప్రతివాదులుగా పై దావాలో మిమ్ములను చేర్చి ఉన్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 29/02/2024 తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున మీరు 29/02/2024 వ తేది ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల కోర్టు వారికి తెలుపుకోవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:29/02/2024
స్థలం:కదిరి
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్.,
వాదితరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో,కదిరి
O.S. No. 250/2022
Between:
నరాల సురేష్ బాబు S/o ఉతన్న Residing at D.No:26-4-3888, చౌడేశ్వరి కాలనీ హిందూపురం పట్టణము మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.
...Plaintiff
మరియు
D2:నరాల సురేష్ బాబు S/o ఉతన్న Residing at D.No:5/77, సింగనపల్లి, H/o వేపమానిపేట, తలుపుల మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...Defendants
పై దావాలోని D2 ప్రతివాదికి దావా సమన్లు
పై దావాలోని వాది (నరాల సురేష్ బాబు) D2 ప్రతివాది అయిన మరియు ఇతరులపై భాగపరిస్కారపు దావాను పై కోర్టులో వేసి యున్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 22/04/2024 వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున మీరు 22/04/2024 వ తేది ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల కోర్టు వారికి తెలుపుకోవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:22/04/2024
స్థలం:కదిరి
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్.,
వాదితరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ గౌరవనీయులైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో,కదిరి
O.S. No. 246/2023
Between:
వెల్దుర్తి వెంకట సుబ్బయ్య S/o సుబ్బారాయుడు, Residing at D.No:1/1106/A, వెన్నెల వీధి, కదిరి పట్టణము మరియు మండలం, Now at D.No:1/33-FDF-4, వాణి వీధి, కదిరి పట్టణము మరియు మండలం,
శ్రీ సత్యసాయి జిల్లా. ...Plaintiff
మరియు
తాతం పార్థసారథి S/o లేట్ ఉతన్న Residing at D.No:11/32, జోగన్నపేట బొమ్మిరెడ్డిపల్లి పోస్ట్, నల్లచెరువు మండలం Now at D.No:4/28, టెంపుల్ స్ట్రీట్, కదిరి పట్టణము మరియు మండలం,
శ్రీ సత్యసాయి జిల్లా. ...Defendants
పై దావాలోని ప్రతివాదికి దావా సమన్లు
పై దావాలోని వాది (వెల్దుర్తి వెంకట సుబ్బయ్య) ప్రతివాది అయిన మీ పైన చూపుడాయకపు దస్తావేజు రీత్యా ఆయనకి రావలసిన బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసి యున్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 25/04/2024 తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున మీరు 25/04/2024 వ తేది ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల కోర్టు వారికి తెలుపుకోవలెను. లేనిచో ఘనమైన కోర్టు వారు పై దావాను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:25/04/2024
స్థలం:కదిరి
జి.గురులింగస్వామి, బి.ఎ., బి.ఎల్.,
వాదితరుపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో,కదిరి
O.S No. 536/2018
Between:
గుర్రం భారతమ్మ W/o లక్ష్మినారాయణ, D.No:1-1, చిన్నపల్లోల్లపల్లి, H/o తలయర్లవారిపల్లి, నల్లచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
మరియు
జి.చిన్న వెంకటరమణ మరియు ఇతరులు ...ప్రతివాదులు
3వ ప్రతివాదికి దావా నోటీసు
To: సాయల భువనేశ్వరి W/o అశోక్, D.No:2-15, పాతపాళ్యం, H/o తగరకుంట కనగానపల్లి మండలం, అనంతపురం జిల్లా.
అను మీ పైన వాది అయినటువంటి గుర్రం భారతమ్మ ఆస్తుల బాగా పరిష్కారం నిమిత్తం పై వారి కోర్టు నందు దావా దాఖలు చేసి యున్నారు. సదరి దావా మీ హాజరు నిమత్తం పై వారి కోర్టు నందు 12/02/2024న వాయిదా ఉన్నది. సదరు వాయిదా తేదిన మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై వారి కోర్టు నందు ఉదయం 10:30 గంటలకు హాజరు కావలెను. అట్లు హాజరు కానీ యెడల మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:12/02/2024
స్థలం:కదిరి
వి.ప్రసాద్ రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
వాదిపరం వకీలు, కదిరి.

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ : టిడిపి

సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

సమావేశంలో మాట్లాడుతున్న బికె. పార్థసారథి

ప్రజాశక్తి - మడకశిర

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అని అన్నారు. పన్నుల బాదుడే తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏవీ లేవన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఎపి అప్పులు రెట్టింపు అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం పరిశీలకులు పులివెందుల పార్థసారథి రెడ్డి , పట్టణ అధ్యక్షులు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్, జిల్లా కార్యదర్శి అమరాపురం మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే అని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి గురువారం విమర్శించారు. పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత.. ఖర్చులు పిసరంత అని తెలిపారు.రూ.13వేల కోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు.పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని అన్నారు.

ధర్మవరం టౌన్ : ఏపీ బడ్జెట్ చూస్తే అంకెల్లో సంక్షేమం ఊహల్లో అభివృద్ధి కనిపిస్తోందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాలశ్రీరామ్ వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన అనంతపురంలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం కోసం వైసీపీ బడ్జెట్ ప్రవేశపెట్టినట్లు ఉందన్నారు. అప్పులుచేసి డబ్బు పంచితే అది పేదరిక నిర్మూలన అవుతుందా అని ప్రశ్నించారు. అభివృద్ధి గురించి చెబుతున్న జగన్ సర్కార్ రాష్ట్రంలో కనీసం రోడ్లు కూడా వేయలేని దుస్థితిలో ఉందన్నారు. ఓటాన్ అకౌండ్ బడ్జెట్లో అసలు జిల్లాకు ఎంత కేటాయించారన్నది స్పష్టత రాలేదన్నారు. హంద్రీనీవాతో పాటు హెచ్ఎల్సీ కాలువల గురించి ప్రస్తావనే లేదన్నారు. మరోవైపు రైతులకు స్వాంతన కల్గించేలా ఈ బడ్జెట్లో ఒక అంశం కూడా లేదన్నారు. ఉమ్మడి అనంత కరువు కోరల్లో ఉంటే సాయం చేస్తామన్న ప్రకటన కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. సంక్షేమం పథకాల గురించి తప్ప అభివృద్ధి గురించి బడ్జెట్లో ఏమీలేదన్నారు. డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లుగా చెప్పిన సర్కార్ సామాన్యులపై విద్యుత్ రూపంలో ఇప్పటికే వేల కోట్లు రుపాయల భారం మోపిందన్నారు. సగటు వ్యక్తి విద్యుత్ ఛార్జీల భారాన్ని మోయలేకపోతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ తమ మానస పుత్రిక అని చెప్పుకునే ప్రభుత్వం ఈ పథకం కింద ఉన్న బకాయిల సంగతేంటో చెప్పలేదన్నారు. ఇలా అన్ని వర్గాలను మభ్యపెడుతూ మరోసారి మోసానికి శ్రీకారంచుట్టారన్నారు.అయితే ప్రజలు ఈ బడ్జెట్‌తో పాటు ప్రభుత్వాన్ని నమ్మలేదన్నారు. వైసిపికి ఇదే చివరి బడ్జెట్ అవుతుందని జోస్యం చెప్పారు.

కదిరి, టౌన్ : రాష్ట్ర బడ్జెట్ అంచనాలు కొండంత.. ఖర్చులు గోరంతలా ఉందని టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఎద్దేవా చేశారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు. విద్యుత్ ఛార్జీల వడ్డన లో వైసీపీ సర్కార్ ముందు నిలిచిందన్నారు.

'ఫేక్ ప్రచారాలకు కేరాఫ్ వైసిపి'

ప్రజాశక్తి - పెనుకొండ

ఫేక్ ప్రచారాలకు కేర్ అఫ్ అడ్రస్ వైసిపినే అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ విమర్శించారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి మాట ,ప్రతి అడుగు ఫేక్ అని వైసిపి పెటిఎం బ్యాచ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టే బాధ్యత ప్రజలు తీసుకోవాలన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ,కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా కలిపి చేసిన పోస్టర్ వైస్సార్సీపీ ఫేక్ ప్రచారాలకు పరాకాష్ట అన్నారు. ఢిల్లీలో అడుగు పెట్టకముందే విష ప్రచారం భేటీ మొదలు కాకుండానే పొత్తులు, సీట్లు ఖరారు అంటూ ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఫేక్ ప్రచారాలు చేసే వాళ్లకు భవిష్యత్తు లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాధవ నాయుడు, జె డ్పీటీసీ వెంకట రమణ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు డీవీ ఆంజనేయులు, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజనేయులు, గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, సోము,త్రివేంద్ర, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, అన్సార్ భాష, మంజునాథ్,వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

ప్రతి మహిళా ఆర్థికశక్తిగా ఎదగాలి

ప్రజాశక్తి బత్తలపల్లి

ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఆర్థికశక్తిగా ఎదగాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కెఎన్.నరసయ్య సూచించారు. బత్తలపల్లి భారతి మండల సమాఖ్య వారి ద్వారా రూడ్సెట్ వారి సహకారంతో ఆరు రోజులు పాటు మహిళలకు టైలరింగ్‌పై ఉచిత శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ పూర్తి కావడంతో గురువారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో శిక్షణ తీసుకున్న 35 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డిఆర్‌డిఎ పీడీతో పాటు ఎల్డీఎం రమణకుమార్, రూడ్సెట్ డైరెక్టర్ నాగరత్నమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు తెలిసిన వ్యాపారాన్ని చేపట్టాలని సూచించారు. మహిళలు సాంకేతిక శిక్షణ తీసుకుని ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చేస్తాయికి రావాలని ఆకాంక్షించారు. అనంతరం శిక్షణ పూర్తీ చేసుకున్న 35 మంది మహిళలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రామ్మోహన్, ఏపీఎం సుదర్శన్‌రాజు, రూడ్ సెట్ సిబ్బంది ఉషారాణి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి రొద్దం

మండలంలోని చిన్నమంతురు సచివాలయ సిబ్బందికి సమయపాలన లోపించింది. గురువారం ఉదయం సమయానికి సిబ్బంది హాజరు కాలేదు. అనంతరం ఎఎన్ఎం మాత్రమే వచ్చి కార్యాలయం తలుపులు తీశారు. సచివాలయ సిబ్బంది దాదాపు 50 నుంచి 100కిలోమీటర్ల దూరం నుంచి హాజరవుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఉదయం సమయానికి హాజరు కాలేక ప్రజలకు సకాలంలో సేవలు అందించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఓటర్ల నమోదులో బిఎల్‌ఒలదే ప్రధాన పాత్ర

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఓటర్ల నమోదు,మార్పులు, తీసివేతల ప్రక్రియ అత్యంత ప్రాధాన్యమైనదని ఇందులో బిఎల్‌ఒలది ప్రధాన పాత్ర అని తహశీల్దార్ శివశంకర్ నాయక్ అన్నారు. గురువారం స్థానికమండల పరిషత్ కార్యాలయంలో బిఎల్వోలతో పెండింగ్ క్లెయిమ్ పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బల్క్‌గా అందిన దరఖాస్తులపై ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తగు పరిష్కారం చేయాలన్నారు. అర్హులైన ఓటర్లను తొలగించరాదని స్పష్టం చేశారు.చేర్పులు తొలగింపులు మృతులకు సంబంధించి బిఎల్వోలు రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇఒఆర్‌డి దివాకర్, ఎఎస్ఒ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, ఏవో ఓబిరెడ్డి, బిఎల్ఒలు పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకు అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకును అభివృద్ధి బాటలో నడపడమే తమ లక్ష్యమనిచైర్మన్ బండారు ఆదినారాయణ, సభ్యులు వాయల్పాడు ఇనయ తుల్లా, చుక్కలూరు రమేష్ తెలిపారు. గురువారం స్థానిక టౌన్‌బ్యాంకు కార్యాల యంలో మహాజన సభ సమావేశం నిర్వహించారు. 2024-25 సంవత్సరపు బడ్జెట్‌ను ఆమోదించారు. టౌన్ బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపేందుకు సభ్యులు, ఖాతాదారుల సహాయ సహకారాలు ముఖ్యమని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టౌన్‌బ్యాంక్ చైర్మన్

మహిళా సాధికారతకు పెద్దపీట

ప్రజాశక్తి - హిందూపురం

మహిళాభివద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైసిపి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు శాంతమ్మ, దీపిక అన్నారు. గురువారం పట్టణంలోని ఎంజీఎం మైదానంలో హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల మహిళలకు ఆసరా నిధులకు సంబంధించి మెగా చెక్కును అందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో దీపిక, శాంతమ్మతోపాటు వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ బలరామి రెడ్డి, వైసిపి నాయకురాలు మధుమతి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న దృశ్యం

ఆర్ఐపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

కొత్తచెరువు : కొత్తచెరువు ఆర్ఐ దుర్గేష్‌పై లోచర్ల సర్పంచి కుమారుడు నారాయణస్వామి చేసిన దాడిని పలువురు ఖండించారు. ఈసందర్భంగా అమరావతి ఉద్యోగుల సంఘం చైర్మన్ మైనుద్దీన్, ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షురాలు స్వాతి, తహశీల్దార్ కళావతి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ విధులు నిర్వర్తించాలంటే ఇబ్బందిపడే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రాజకీయ నాయకుల దాడులు అధికమవుతున్నాయన్నారు. అలాంటి వారిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఆర్ఐ పై తీవ్ర పదజాలంతో దూషించిన నారాయణస్వామిని తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్‌తో పాటు కలెక్టరేట్ ఉద్యోగులు మధు నాయక్, వీఆర్వోలు వేణుగోపాల్, నారాయణప్ప, ఓబులేసు ,చెన్నయ్య, సురేషు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: కొత్తచెరువు ఆర్ఐ దుర్గేష్, వీఆర్వో చెన్నయ్యపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ సిబ్బంది గురువారం నిరసన తెలిపారు. ఈ మేరకు వారు పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ముందు భోజన విరామం అనంతరం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ డివిజనల్ సంఘం నాయకులు మాట్లాడుతూ లోచర్ల సర్పంచి కుమారుడు నారాయణస్వామి రెవెన్యూ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాక చేయి చేసుకోవడానికి ప్రయత్నించారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రోజురోజుకు అధికారుల పైన దాడులు పెరుగుతున్నాయని వీటిని నివారించకపోతే భవిష్యత్తులో రెవెన్యూ అధికారులకు భద్రత కరువు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశ్యారు.ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, ఉదయ్ కుమార్, మనోజ్ కుమార్ రెడ్డి, మంజుల, నరసింహులు, డిటిలు, డిఐలు, శేఖర్ చంద్రశేఖర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : ఆర్ఐ దుర్గేష్ పై దాడి చేసిన లోచర్ల సర్పంచ్ గంగులమ్మ కుమారుడు వైసీపీ నాయకుడు నారాయణస్వామిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టిడిపి వడ్డెర సాధికారిక సమితి జిల్లా కన్వీనర్ పల్లపు రవీంద్ర, నియోజకవర్గం కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, చంద్రమోహన్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లపు మహేంద్ర తీవ్రంగా ఖండించారు శ్రీవిద్య కళాశాల ఆవరణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం సచివాలయంలో రిజిస్ట్రేషన్ కోసం వెళ్లిన ఆర్ఐ దుర్గేష్ పై తీవ్ర పదజాలంతో దూషించి దాడికి పాల్పడ్డారన్నారు ఇలాంటి సంఘటనలకు పాల్పడితే అధికారులు విధులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తక్షణమే నిందితుడిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణప్ప, వెంకటనారాయణ, ఆలకుంట పెద్దన్న, శంకర్, అనిల్, ప్రసాదు, కిష్టప్ప, వెంకటేశు, నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : కొత్తచెరువు ఆర్ఐ దుర్గేష్, విఆర్ఓ చెన్నయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు వారు గురువారం తహశీల్దార్ కార్యాయలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జాకీర్, ఆర్ఐ నాగేంద్ర వీఆర్వోలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : కొత్తచెరువు మండలం లోచర్ల గ్రామంలో ఆర్ ఐ దుర్గేశ్‌ను దుర్భాషలాడిన వైసిపి నాయకుడు నారాయణస్వామిని వెంటనే అరెస్టు చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ ముందు ఉద్యోగ సంఘాల నాయకుడు, డిప్యూటీ తాసిల్దార్ మైముద్దీన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

గంజాయి సాగుదారునికి నాలుగేళ్లు జైలు

పుట్టపర్తి రూరల్: గంజాయి సాగుచేసిన నిందితుడికి నాలుగు సంవత్సరాలు జైలు, పదివేల రూపాయల జరిమానాను ఒకటవ అదనపు జిల్లా సెషన్ కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి విధించినట్లు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. పరిగి మండలం ఎర్రగుంట పంచాయతీ నేతల పల్లి గ్రామానికి చెందిన వై నారాయణప్ప తన వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం అందడంతో 2019 సెప్టెంబర్ 14వ తేదీన పోలీసులు దాడులు నిర్వహించి మడకశిర ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించి పరిగి తహాశీల్దార్ సౌభాగ్య లక్ష్మి కూడా పర్యవేక్షించారు .ఈ కేసు 2019 నుంచి ఇప్పటివరకు కోర్టులో విచారణ కొనసాగింది. ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జెస్ కోర్టు (ఎస్ డి పి ఎస్) అనంతపురం ఇన్‌చార్జ్ ఫ్యామిలీ కోర్ట్ జడ్జి హరిత నిందితుడికి నాలుగు సంవత్సరాల జైలుశిక్ష, 10 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ అన్నపూర్ణ తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

మడకశిర : రొల్ల మండలం హొట్టేబెట్ట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి భరత్ తమ్ముడు నరేష్ గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మన్న, ఈరన్న, బాలకృష్ణ, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : హిందూపురం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని చోలేమర్రి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కుమార్ కుమారుడు మారుతి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు శశిభూషణ్ చోలేమర్రి గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దలింగప్ప, కుళ్లాయప్ప, ఓబుళప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐపై దాడి హేయం : బికె

పెనుకొండ : కొత్తచెరువు మండల పరిధిలో లోచర్ల సచివాలయంలో విధి నిర్వహణలో వున్న ఆర్ఐ దుర్గేష్‌పై వైసీపీ నాయకుడు నారాయణస్వామి దాడి చేయడం దుర్మార్గమని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి విమర్శించారు. ప్రభుత్వంలో ప్రజలకే కాదు అధికారులకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు.మొన్నటి రోజున విశాఖపట్నంలో తహశీల్దార్ ను చంపడం నిన్నటి రోజున ఎర్రచందనం స్మగ్లర్లు పోలీసును పొట్టన పెట్టుకున్న సంగతి మరవకముందే ఆర్ ఐ పై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు.ఈ దుర్మార్గపు ప్రభుత్వంలో ఎవరికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఉద్యోగులు, కార్మికులు, కర్షకులను కోరారు.

కౌన్సిలర్‌ను కలిసిన నాయకులు

మడకశిర : పట్టణంలోని కౌన్సిలర్ బలరామును వైసిపి నాయకులు కలిశారు. వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్త ఎస్ఎల్.ఈరలక్కప్ప ,రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది వైసి గోవర్ధన్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి జి బి శివకుమార్, పట్టణ కన్వీనర్ ఎన్ పుట్ట కామప్ప కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ వెంకట లక్ష్మమ్మ , కౌన్సిలర్లు మేఘన రమేష్ , సతీష్ రెడ్డి , సిద్దప్ప ,సుధాకర్ నాయక్ , సురంగాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రం తనిఖీ

రొద్దం : మండలంలోని నల్లూరు అంగన్వాడీ కేంద్రాన్ని సిడిపిఒ శాంతలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. సెంటర్ శుభ్రత, రిజిస్టర్ నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యకరంలో సూపర్ వైజర్ అనురాధ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు

కొత్తచెరువు : ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ను సచివాలయాల్లో సిబ్బంది వేగవంతంగా నిర్వహించాలని ఆర్డీవో భాగ్యరేఖ ఆదేశించారు. ఈ మేరకు ఆమె గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కళావతి, డిటి స్వాతి, వీఆర్వోలు వేణు, శ్రీనివాసులు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : పురపాలక సంఘ వ్యాప్తంగా చేపట్టిన జగన్న ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సచివాలయ సెక్రెటరీలకు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి అదేశించారు. గురువారం పట్టణంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల పక్రియను ఆయన పరిశీలించారు.

బత్తలపల్లి : ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ను పక్కాగా చేపట్టాలని ఎంపీడీవో శివనాగప్రసాద్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం-2లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్లు జరగాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు నారాయణస్వామి. ఆశోక్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ముదిగుబ్బ : మండలం పీసీ రేవు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పరిటాల శ్రీరామ్ సమక్షంలో టిడిపిలో చేరారు గ్రామానికి చెందిన రాముడు, యోగ, రవి, సూరి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలకు డిమాండ్

హిందూపురం : హిందూపురం పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుమతులు లేని పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థిసంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు డిఇఒ మీనాక్షికి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత ముందుకు రావాలి

హిందూపురం : దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది యువతతోనే సాధ్యం అవుతుందని, అందుకు యువత ముందుకు రావాలని వైసిపి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు శాంతమ్మ, దీపికలు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎస్‌డిజిఎస్ కళాశాలలో వైఎస్ఆర్‌సిపి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జగనన్న కాలేజ్ కెప్టెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాంతమ్మ, దీపిక, రాష్ట్ర వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షులు పోనుగంటి చైతన్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వైసిపి హయాంలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవ, జాయింట్ సెక్రటరీ అమర్‌నాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు కదిరేష్, ఎస్‌డిజిఎస్ కాలేజ్ సెక్రటరీ బైసాని రాంప్రసాద్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ప్రతిష్టను దిగజారిస్తే సహించం : టిడిపి

పుట్టపర్తి అర్బన్ : పార్టీ ప్రతిష్టలు బలహీనపరిచే కార్యక్రమాలు ఎవరు చేసినా సహించేది లేదని టిడిపి నాయకులు హెచ్చరించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో నియోజకవర్గంలోని పట్టణ, మండల కన్వీనర్లు ఆ పార్టీ అనుబంధ సంస్థ నాయకులు సమావేశమై పలు తీర్మానాలు చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి తమ నేత అని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తోందని నాయకులను కార్యకర్తలను పలు వర్గాల వారిని వైసిపి ప్రభుత్వం అణచివేసింది అన్నారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసీపీని గద్దె దింపుదామన్నారు. పార్టీ ప్రతిష్టను భంగపరిచే వారి పట్ల సహించేది లేదని అనవసరంగా బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు. క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారాలు నియోజకవర్గ ఇన్చార్జి పల్లె రఘునాథ్ రెడ్డికి ఉన్నాయని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా పార్టీ ప్రతిష్టను దెబ్బతీయకుండా అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వెంకటేష్, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్, తెలుగు యువత నాయకులు కొనంకి గంగాధర్, మనోహర్, అంబులెన్స్ రమేష్, శంకర్, దారపనేని చంద్రశేఖర్, గణేష్, ఉమాపతి, కేశవ నాయుడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు